క్లుప్తంగా

చిన్నారులకు చిలుకల దండలు



జనగామ: హోలీ పండుగ పురస్కరించుకుని శుక్రవారం జిల్లాలోని కుటుంబాలు గురువారం చిన్నారులకు చిలుకల దండలు వేశారు. 12 ఏళ్ల లోపు పిల్లలకు బాలారిష్టాలు తొలగిపోవడంతో ద్వేషం, శత్రుత్వాన్ని కాల్చి వేసి ప్రేమ అనే తీపి దండతో పిల్లలకు తల్లిదండ్రులు, అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలు ఆశీర్వచనాలు అందించారు.

గోవులు, గేదెలను పట్టుకుని పోలీసులకు అప్పగింత



జనగామ: జిల్లా కేంద్రం మీదుగా గోవులు, గేదెలను తరలిస్తున్న నాలుగు వాహనాలను శుక్రవారం విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి మోహన భార్గవ పట్టుకుని పోలీసులకు అప్పగించారు. కలెక్టరేట్ ప్రాంతోలని బ్రిడ్జి, పట్టణ ంలోని ఫ్లైఓవర్, నెహ్రూపార్కు, బీఎస్ఎన్ఎల్ ఆఫీసు వద్ద నాలుగు వాహనాల్లో ఉన్న 40 గేదెలు, అవులను జనగామ మండలం పెద్దరామన్‌చర్ల గోశాలకు తరలించారు. అనంతరం మోహన కృష్ణభార్గవ మాట్లాడుతూ ఒక్క రోజే లెక్కలేనన్ని గోవులు, ఎద్దులు, పశువులు కోతకు తరలిస్తూ పట్టుబడడం బాధగా ఉందన్నారు. వాహనంలో ఎక్కువ సంఖ్యలో పశువులను తీసుకు వెళ్లేందుకు వాటి కొమ్ములను కట్ చేసి, రక్తం కారుతున్నా ఒకదానిపై ఒకటి కుక్కేశారన్నారు. హిందూవాహిని, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అధికారులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. గోవుల తరలింపుపై పోలీసులు దృష్టి సారించాలని కోరారు.

‘అభివృద్ధి పేరుతో మోసం’



రఘునాథపల్లి: ఈ నెల 16న స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి చెప్పడం ప్రజలను మోసం చేయడమే అని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు, మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 14 నెలల పాలనలో తట్టెడు మట్టి కూడా పోయని ఎమ్మెల్యే .. రూ.800 కోట్లు తెస్తున్నానంటే ప్రజల చెవ్వుల్లో పూలు పెట్టడమే అని ఎద్దేవా చేశారు. రైతుల పక్షాన ఎమ్మెల్యే జగదీష్‌చందర్‌రెడ్డి అసెంబ్లీలో ప్రశ్నిస్తే అకారణంగా సస్పెండ్ చేయడం దుర్మార్గమని, దీనిపై శనివారం నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ముసిట్ల విజయ్, లోకుంట్ల సృజన్, కావటి రాజయ్య, దుబ్బాక హరీష్, ముక్క పరశురాములు, రాజేందర్‌నాయక్, జోసఫ్, గాదె కుమార్, యామంకి కృష్ణ, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నిక

రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం సమావేశమై యూత్‌కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బక్క రాజుయాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజుయాదవ్ మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ నెల స్టేషన్ ఘన్‌పూర్‌లో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి సభకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కొడకండ్ల: హోలీ సంబురాల్లో చిన్నారులు



జనగామ: హిందూవాహిని ఆధ్వర్యంలో..



జనగామ: పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ..



జనగామ: అధికారికి రంగులు చల్లుతున్న కలెక్టర్ రిజ్వాన్‌బాషా



అంబరాన్నంటిన హోలీ సంబురాలు

జిల్లా వ్యాప్తంగా హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. చిన్నాపెద్ద తేడా లేకుండా అందరూ శుక్రవారం హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా రంగులు పూసుకుని ఆనందంగా గడిపారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



జనగామ: రంగులు చల్లుకుంటున్న చిన్నారులు



పాలకుర్తి టౌన్: వేడుకల్లో మనం గ్రూప్ మహిళలు



దేవరుప్పుల: సూర్యాపేట రహదారిపై..



జఫర్‌గఢ్: వేడుకల్లో ఆర్యవైశ్యులు



దేవరుప్పుల: పెద్దమడూరులో.. చిన్నారులు



జనగామ: డీసీపీని భుజాలపై ఎత్తుకున్న సీఐ, ఎస్సైలు



జనగామ: హోలీ వేడుకల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్, డీసీపీ



రఘునాథపల్లిలో.. ఆర్యవైశ్య సంఘం నాయకులు



బచ్చన్నపేట: వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు



స్టేషన్‌ఘన్‌పూర్: హోలీ వేడుకల్లో యువత



స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లిలో..



బచ్చన్నపేట: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..



జఫర్‌గఢ్‌లో..యువకులు



చిల్పూరు: మల్కాపూర్‌లో.. నాయకులు



జనగామ: కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో జర్నలిస్టులు



జనగామ: పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..



జనగామ రూరల్: శామీర్‌పేటలో..



జనగామ: బైక్ ర్యాలీ తీస్తున్న విశ్వబ్రాహ్మణులు



జనగామ: ఆల్‌ఇండియా బంజారా సేవా సంఘ్, ఎల్‌హెచ్‌పీఎస్, జీవీఎస్ ఆధ్వర్యంలో..



జనగామ: బతుకమ్మకుంటలో వాకర్స్..



జనగామ: రైల్వేస్టేషన్ ఏరియాలో..



తరిగొప్పులలో..



కొడకండ్ల: సంబురాల్లో యువకులు

విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

జఫర్‌గఢ్: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి ప్రభుత్వం 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మండల కార్యదర్శి సిరికొండ అర్జున్ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యాకన్న హాజరై మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ నెల 16న స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించనున్న సీఎం సభకు ముందే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు శ్రీకాంత్, హరీష్, పవన్, సుమన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాథోడ్

అభినందనీయం

జఫర్‌గఢ్: ప్రజా ఉద్యమాల ద్వారా సాధించుకున్న కోనాయిచలం ప్రభుత్వ భూమిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించనుండడం అభినందనీయమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి జఫర్‌గఢ్ మండల కేంద్రానికి వచ్చే ప్రధాన రహదారిని అనుకొని కోనాయిచలం గ్రామ పరిధిలో సర్వే నంబర్ 161లో 26 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమిని నాటి అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు అప్పటి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై, అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో పాటు భూ ఆక్రమణకు పాల్పడ్డారన్నారు. దీనికి వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. నాటి కలెక్టర్ దేవసేన ప్రత్యేక చొరవ తీసుకుని కోనాయిచలం భూములపై విచారణ చేపట్టి ప్రభుత్వ భూమిగా తెల్చడంతో పాటు బోర్డును సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తమ పోరాటాల ఫలితంగా రూ.కోట్ల విలువైన భూమి ప్రభుత్వానికి దక్కడంతో పాటు అట్టి స్థలంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కాబోతున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో స్కూల్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. ఇటీవల జిల్లా పర్యటనలో భాగంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ కోనాయిచలం ప్రభుత్వ భూమిని సందర్శించి పార్టీ నాయకత్వాన్ని అభినందించారని తెలిపారు.

సీఎం సభను అడ్డుకుంటాం

- మాజీ జెడ్పీటీసీ రవి



మాట్లాడుతున్న రవి

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో ఈనెల 16న జరగనున్న సీఎం రేవంత్‌రెడ్డి సభను అడ్డుకుంటామని మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ నేత మారపాక రవి అన్నారు. ఘన్‌పూర్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలు మారిన వారిని రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్‌రెడ్డి చెప్పారని, ప్రస్తుతం వ్యక్తిగత స్వార్థ రాజకీయాల కోసం పార్టీ మారిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించే సభకు సీఎం రావడం విడ్డూరంగా ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ పాలనలో రైతులు రాజుల్లా జీవించారని, ప్రస్తుతం సాగునీరు అందక పంటలు ఎండి రైతులు దుర్భర జీవితాలు గడుపుతున్నారన్నారు. ఎన్నికల ముందు చేసిన హామీలను విస్మరిస్తూ ప్రజలను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఎండగడుతాయమని, సీఎం సభను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య నేతృత్వంలో అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చల్లా చందర్‌రెడ్డి, తాటికొండ సురేష్, మాచర్ల గణేష్, కనకం గణేష్, గుండె మల్లేష్, గుర్రం చిట్టిబాబు, గాదె రాజు తదితరులు పాల్గొన్నారు.

కెపాసిటర్ బ్యాంకు ఏర్పాటు

సాక్షి ఎఫెక్ట్..

బచ్చన్నపేట: మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ 133/11 కేవీ సబ్ స్టేషన్‌లో అధికారులు కెపాసిటర్ బ్యాంకును అమర్చారు. ‘విద్యుత్ సరఫరాలో అంతరాయం’ అనే శీర్షికన సాక్షిలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి ట్రాన్స్‌కో అధికారులు స్పందించారు. విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ టి.వేణు, డివిజనల్ ఇంజనీర్ లక్ష్మీనారాయణరెడ్డి, ఏఈ రాజ్‌కుమార్, ప్రొటెక్షన్ ఏఈ జవహర్‌లు సబ్‌స్టేషన్‌ను పరిశీలించారు. అనంతరం కెపాసిటర్ బ్యాంకును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని, సాంకేతిక లోపాలు ఏర్పడితే వెంటనే సవరిస్తున్నామని తెలిపారు. ఇక మీదట సబ్‌స్టేషన్ పరిధిలో రైతులకు ఎలాంటి విద్యుత్ ఇబ్బందులు తలెత్తవని చెప్పారు. ఈ కార్యక్రమంలో లైన్‌మన్ శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ లైన్‌మెన్ శ్రీరాంపరశురాం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సబ్‌స్టేషన్ వద్ద ఎస్ఈ వేణుతో అధికారులు

సోమనాథుడి కవిత్వాన్ని భావితరాలకు అందించాలి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి

పాలకుర్తి టౌన్: తెలంగాణ ఆది కవి పాల్కురికి సోమనాథుడి కవిత్వ వారసత్వాన్ని భావితరాలకు అందించాలని కాంగ్రెస్ నియోజవర్గ అధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సోమనాథ స్మృతి వనంలో సోమనాథ కళాపీఠం ఆధ్వర్యాన 786వ దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమనాథుడి విగ్రహానికి ఝాన్సీరెడ్డి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం పీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఝాన్సీరెడ్డి ముఖ్యఅతిగా పాల్గొని మాట్లాడారు. పాలకుర్తి కవులకు, కళాకారులు, రచయితలకు పుట్టినిల్లు అన్నారు. ఈ సందర్భంగా సోమనాథ కళాపీఠం కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త శ్రీలేక సాహితీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ టి.శ్రీరంగ స్వామి, మారెడుకొండ బ్రహ్మచారి, బేతి రమేష్, డాక్టర్ మార్గం లక్ష్మీనారాయణ, ఇమ్మడి దామోదర్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



సోమనాథుడి విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటిస్తున్న ఝాన్సీరెడ్డి, కవులు


సంక్షిప్త సమాచారం

చలివేంద్రం ప్రారంభం



చిల్పూరు: ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు వెంకటాద్రిపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుర్రపు విజయ్‌కుమార్ చిన్నపెండ్యాల–తరిగొప్పుల రహదారిలో ఉకో కాక పేర చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కాగా, శుక్రవారం గ్రామ అర్చకుడు చొల్లేటి రాజేశ్వరశర్మ చలివేంద్రాన్ని ప్రారంభించారు.

పరామర్శ



జనగామ రూరల్: జిల్లాలోని పలు గ్రామాల్లో ఇటీవల తాటిచెట్టు పైనుంచి పడి గాయపడి హైదరాబాద్ నాగోల్‌లోని సుప్రజ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని శుక్రవారం బీసీ కమిషనర్ మెంబర్ బాలలక్ష్మి పరామర్శించారు. మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్‌కుమార్, కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటమల్లయ్యలతో కలిసి జిల్లాలోని చీటకోడూరుకు చెందిన బాల్నె శ్రీనివాస్, పెద్దమడూరుకు చెందిన గొడిశాల శ్రీనివాస్, గొల్లపల్లికి చెందిన తీగల పరశురాములును పరామర్శించారు. గాయపడ్డ గీత కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తున్న విజయ్‌కుమార్‌ను అభినందించారు.

సేవలతోనే నిజమైన సంతృప్తి



రఘునాథపల్లి: సమాజంలో చేపట్టే సేవా కార్యక్రమాలతో జీవితానికి నిజమైన సంతృప్తి లభిస్తుందని లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్ అన్నారు. క్లబ్ జోనల్ చైర్మన్ కూరెల్లి ఉపేందర్ మనుమరాలు జశ్విత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద పులిహోర ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కూరెల్లి వేదకుమార్, వినయ్‌కుమార్, క్లబ్ పూర్వ అధ్యక్షుడు పండి శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

‘ఆరు గ్యారంటీలు అమలు చేసిన తర్వాతే సీఎం రావాలి’

జనగామ: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసిన తర్వాతనే సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాకు రావాలని, లేని పక్షంలో అడ్డుకుని తీరుతామని బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ రావుల తిరుమల్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఇచ్చిన హామీలు, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించకుండా ఉద్యమాల గడ్డ జనగామ జిల్లాకు సీఎం రావద్దన్నారు.

హోలీ రోజు గుడ్డును పగులగొట్టొద్దు



పాలకుర్తి: హోలీ పండుగ సందర్భంగా కోడి గుడ్డును నెత్తిపై పగుల కొట్టడం సరికాదని చెన్నూరుకు చెందిన బాల బోయిన నరేశ్ అన్నారు. శుక్రవారం హోలీ పండుగను పురస్కరించుకుని ఆయన గుడ్లను ఉడకబెట్టి పలువురికి తినిపించారు. గుడ్లను ఉడికించి తినిపించడంతో గ్రామస్తులు ఆయనను అభినందించారు.

హామీ నెరవేర్చాలి



దీక్షలో కూర్చున్న ఎంఎస్పీ నాయకులు

రఘునాథపల్లి: ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగాలు కల్పిస్తామని అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఎంఎస్పీ జిల్లా నాయకుడు ఎండీ రఫీ డిమాండ్ చేశారు. వర్గీకరణ చేపట్టకుండా ఉద్యోగ ఫలితాలను విడుదల చేయడాన్ని నిరసిస్తూ మండల అధ్యక్షుడు సుంచు సురేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చేపట్టిన నిరహార దీక్షలు శుక్రవారం నాటికి ఐదో రోజుకు చేరాయి. వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి దయాకర్‌మాదిగ, నాయకులు మచ్చ అబ్బయ్య, తాళ్లపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా డ్రెయినేజీ

- పొంచి ఉన్న ముప్పు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని 6వ వార్డు ప్రధాన రహదారిలో మురుగు నీరు రోడ్డు దాటేలా రెండేళ్ల క్రితం నాసిరకంగా డ్రెయినేజీ ఏర్పాటు చేసి దానిపై ఐరన్, కాంక్రీట్‌తో స్లాబ్ వేశారు. దీనిపై నిత్యం వాహనాలు వెళ్తుండటంతో డ్రెయినేజీ పై కప్పు సిమెంట్, ఐరన్ ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. ఆరు నెలలు కావస్తున్నా గ్రామ పంచాయతీ సిబ్బంది, అధికారులు ఎటువంటి మరమ్మతు పనులు చేయడం లేదు. నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి వేళ గ్రామస్తులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ సిబ్బంది, అధికారులు స్పందించి మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



రహదారిపై ప్రమాదకరంగా ఉన్న డ్రెయినేజీ